





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

సోమవారం 28 ఏప్రిల్ 2025 పేజీలు 8





ఐకమత్యంతో ముందుకు సాగుదాం...

# ఉగ్రవాదాన్ని నివారిద్దాం

■టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతికుమార్ ■ఏ.పి.ఐ.ఐ.సి కాలనీలో శాంతి ర్యాలీ 8

చక్కటి వేసవి కోసం...

# ముందస్తు జాగ్రత్త

మన ఇంటిని భద్రంగా ఉంచుకుందాం..

కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు




మచిలీపట్నం మేజర్ న్యూస్ : వేసవి సెలవులు ఎప్పుడు ఇస్తారా. అని పిల్లలు, తల్లిదండ్రులు ఎదురుచూడటం సహజం. అయితే వీరితోపాటు ఇదే అదును కోసం మరొకరు కూడా ఎదురుచూస్తుంటారు. వారెవరో తెలుసా.. దొంగలే.. వేసవిలో తాళం వేసి ఉండే ఇళ్లే లక్ష్యంగా దొంగలు విరుచుకు పడతారు. దొరికినకాడికి దోచుకెళ్తారు. సాధారణ రోజులతో పోల్చితే వేసవి కాలంలోనే ఇళ్లలో దొంగతనాలు అధికంగా జరుగుతుంటాయి. ఇం దుకు కారణం ఇంట్లో అందరూ ఊళ్లకు వెళ్లడం, రాత్రి వేళల్లో ఆరుబయట, మేడపైన నిద్రించేందుకు వెళ్లడం వంటివి. ఇలాంటి దొంగతనాలను తగ్గిం చేందుకు జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా పోలీ సులు ముందస్తు చర్యలు చేపట్టారు. తాళం వేసి ఉన్న ఇళ్లల్లో దొంగత నాలకు పాల్పడే వారి ఆటలు కట్టించేందుకు నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేశారు. అంతేకాక ప్రజలు కూడా పోలీస్ వారి ఆదేశాలను పాటిస్తూ ఈ వేసవి కాలాన్ని సురక్షితంగా సంతోషంగా మిగతా 2లో...



డాక్టర్ బండారు దంపతుల కృషితో..

# ప్రగతిపథంలో సింగలూరు

వివరాలు 4లో



## డ్రోన్‌లతో అసాంఘిక శక్తులకు చెక్

•3లో..



(మొదటిపేజీ తరువాయి)

## చక్కటి వేసవి కోసం ముందస్తు జాగ్రత్త తీసుకుందాం



కుటుంబ సభ్యులతో గడపాలని ఎస్పీ తెలిపారు. వేసవి సెలవుల్లో ఇంటి భద్రత సంరక్షణ చర్యలపై కృష్ణాజిల్లా పోలీసుల నుండి సూచనలు. వేసవి సెలవుల సందర్భంగా ఇళ్లకు తాళం వేసుకుని ఊరికి వెళ్లే వారు స్థానిక పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వాలి.తద్వారా రాత్రి, పగలు గస్తీ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది మీ ఇంటి చుట్టుపక్కల ప్రాంతంలో నిఘాను ఏర్పాటు చేస్తారుఇంటి ప్రధాన, వెనుక ద్వారాలకు తాళాలు, చుట్టూ ఉన్న కిటికీలకు టవర్ బోల్ట్ లు వేయాలి. ఇంటి చుట్టుపక్కల ప్రాంతాలు కనబడేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి. మరి ముఖ్యంగా అలారం వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం మంచిది.ఇంటి బయట ఎప్పుడు వెలిగేలా లైట్ ఉండాలి. దీని ద్వారా ఇంట్లో ఎవరూ లేరనే అనుమానం ఎవరికి రాదు. తద్వారా జరిగే దొంగతనాలను నివారించగలం. పక్క ఇంటివారికి, స్నేహితులకు లేదా బంధువులకు సమాచారం అందించండి. వారు మీ ఇంటిని పరిశీలిస్తూ ఉంటారు.మీ నివాస ప్రాంతాల చుట్టుపక్కల అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనబడితే వెంటనే సమీప పోలీస్ వారికి సమాచారం అందించండి.ప్రజల సహకారంతోనే సమాజాన్ని సురక్షితంగా ఉంచగలం మీ అందరి బాధ్యత మా ప్రధాన ధ్యేయమని మీ భద్రతకు కృష్ణా జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని ఎస్పీ తెలియజేశారు.

## ఘనంగా నందిగామ ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ వివాహ వేడుక





**నందిగామ, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:** పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ వివాహ మహోత్సవ వేడుక బెంగళూరులో ఘనంగా నిర్వహించారు. ఆదివారం విసన్నపేట నందు రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ పోలీస్ శాఖ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పాత్రికేయులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నందిగామ మీడియా మిత్రులు షాబాన్ భాష, చందు, రమాదేవి, సుభాని, పండు, సీతారాం, ప్రసాద్, హమీద్, కుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్‌లకు, సస్పెక్ట్‌లకు కౌన్సిలింగ్



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు పోలీసు కమిషనరేట్ పరిదిలోని అన్నీ పోలీసు స్టేషన్ల పోలీసు అధికారులు వారి వారి సిబ్బందితో కలిసి ఆయా పోలీసు స్టేషన్ పరిదిలోని రౌడీషీటర్ లకు, లా & ఆర్డర్, క్రైమ్ సస్పెక్ట్ లకు, చెడునడత కలిగిన వ్యక్తులకు వివిధ సమయాలలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో, సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రామాలలో పాల్గోవడం చేయరాదని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంతేకాకుండా గంజాయి, ఇతర మత్తు పదార్ధాల వినియోగం, అక్రమ రవాణా చేయకుండా సత్ ప్రవర్తన మార్గంలో నడవాలని, ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ వారి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవ్వరైనా ఎక్కడైనా గొడవలు, ఇతర నేరాలలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# విస్తృతంగా యాంటీ నార్కోటిక్, ఈగల్ టీం బృందాలు తనిఖీలు







**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్.జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షణ చర్యలలో భాగంగా, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిని గుర్తించే దిశగా ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఆదేశాల మేరకు డి.సి.పి కె.జి.వి.సరిత సూచనల మేరకు ఎ.సి.పి.లు ఎస్.కిరణ్ కుమార్ , కె.లతా కుమారి పర్యవేక్షణలో, పోలీస్ కమీషనరేట్ పరిదిలో యాంటీ నార్కోటిక్, ఈగల్ టీం లను ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక బృంధాల వారు నగరంలోని వివిధ ప్రదేశాలలో విస్తృతంగా తనిఖీ నిర్వహించి చట్ట వ్యతిరేకంగా మద్యం, గంజాయి, ఇతర వస్తువులను రవాణా నియంత్రించడం, అనుమానిత ప్రదేశములపై నిఘా పటిష్టం చేయడంతోపాటు విరివిగా ఆయా ప్రదేశాలను తనిఖీ చేయడం, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించేవారిని అదుపులోకి తీసుకోవడంతో వారికి మత్తు పధార్ధాలను సేవించడం వలన కలిగే అనార్ధాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది. మాదకద్రవ్యాలను ఉపయోగించడం వలన కలిగే అనర్ధాలపై స్కూల్స్, కళాశాలల, పబ్లిక్ ప్రదేశాలలో యువతకు పలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైజ్ ద్వారా అనుమానితులను తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో శనివారం యాంటీ నార్కోటిక్, ఈగల్ టీం బృంధాల వారు నగరంలోని వివిధ ప్రదేశాలలో తనిఖీలను నిర్వహించి 50 మంది అనుమానిత వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఓపెన్ ప్రదేశాలలో మద్యం సేవించిన 20 మందిని అదుపులోనికి తీసుకుని తగు చర్య నిమిత్తం వారిని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి అప్పగించడం జరిగింది. మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైజ్ ద్వారా 20 అనుమానితులను తనిఖీ చేయగా పాత కేసులలో నిందితుడైన ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకుని స్టేషన్ లో అప్పగించడం జరిగింది. విధంగా లేడీస్ హాస్టల్స్ సమీపంలలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

# కమీషనరేట్ పరిధిలో విస్తృతంగా కార్డన్ & సెర్చ్





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్.జిల్లా లో శాంతి భద్రతలు పరిరక్షణ చర్యలలో భాగంగా, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిని గుర్తించే దిశగా ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఆదేశాల మేరకు రూరల్ డి.సి.పి. కె. ఎం మహేశ్వర రాజు, నందిగామ ఏ.సి.పి ఏ.బి.జి.తిలక్ పర్యవేక్షణలో నందిగామ రూరల్ ఇన్స్పెక్టర్ చవాన్, చందర్లపాడు,జగ్గయ్య పేట, చిల్లకల్లు, వీరులపాడు, కంచిక చెర్ల ఎస్.ఐ. మొత్తం 88మంది సిబ్బందితో కలిసి కంచికచర్ల ఇందిరాకాలని గ్రామంలో ఆదివారం తెల్లవారుజము 05.00 గంట ల నుండి 08.00 గంటల వరకు కార్డన్ & సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని 23 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. 07 మంది అనుమానితులను అదుపులోనికి విచారించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.... నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాలు జరుగుతాయని గుర్తించబడిన పరిసర ప్రాంతాలలో అణువణువు, క్షుణ్ణంగా సోదాలు చేయడం జరుగుతుందని, గంజాయి, ఇతర మత్తు పధార్ధాల విక్రయాలు, వినియోగంపై, అనుమానం ఉన్న వ్యక్తులపై ఆరా తీయడం జరిగిందని, శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, రాత్రి సమయాలలో చిన్న చిన్న సంఘటనలు పెద్ద సంఘటనలుగా ప్రజల్లో వ్యాప్తి చెందుతుంది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి ప్రతి రోజూ అన్నీ ముఖ్య ప్రదేశాలలో కార్డన్ & సెర్చ్, ఆకస్మిక తనిఖీలు, వాహన తనిఖీలు, డ్రంక్ & డ్రైవ్ కార్యక్రమాలు నిరంతరం జరుగ్తుందని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఇటువంటి ఘర్షణలకు ఆస్కా రం లేకుండా, అసత్య ప్రచారాలు నియంత్రించేలా పోలీసులు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇకనుంచి తరచుగా కార్డరన్ సెర్చ్ నిర్వహించడంతోపాటు అన్ని ప్రాంతాల్లో తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ జరుగుతుంది. నేరాలు, ఘర్షణలు నియంత్రణకు పూర్తిస్థాయిలో అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# ప్రజలకు భద్రత, భరోసా కల్పిస్తూ రాత్రి గస్తీ







**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ప్రజలకు భద్రత, మేము ఉన్నామన్న భరోసా కల్పిస్తూ రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేసి ఎక్కడా ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు, అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టడి చేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి రోజూ రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేసేందుకు ప్రత్యేకంగా పోలీసు బృందాలను, పోలీసు వాహనాలను ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహనాల తనిఖీలు, లాడ్జ్ లు, హొటల్లు,, నిర్జన ప్రదేశాలలో తనిఖీలు నిర్వహిస్తూ అణువణువూ క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. ఈ నేపధ్యంలో శనివారం రాత్రి సమయంలో ఎన్.టి.ఆర్.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలోని ముఖ్య ప్రదేశాలలో పోలీసు అధికారుల పర్యవేక్షణలో ఆయా పోలీసు స్టేషన్ల ఎస్.హెచ్.ఓ.లు వారి వారి సిబ్బందితో కలిసి రాత్రి గస్తీ నిర్వహించడంతో పాటు అన్ని లాడ్జ్‌లను, హొటల్లను తనిఖీ చేశారు. ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందిస్తూ, మేము ఉన్నామన్న భరోసా కలిగి ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవనం సాగించాలనే ముఖ్య ఉద్దేశంతో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజూ ముమ్మర గస్తీ నిర్వహిస్తూ అసాంఘిక కార్యకలపాలపై అడ్డుకట్ట వేసేవిధంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ముఖ్యంగా నెంబర్ లేని వాహనాలు, మద్యం, గంజాయి, ఇతర మత్తుపదార్ధాల అక్రమ రవాణా పై పటిష్టమైన నిఘా ఏర్పాటులో బాగంగా ముఖ్య ప్రదేశాలలో లా& ఆర్డర్ అధికారులు, సిబ్బంది ముమ్మరంగా వాహన తనిఖీలను నిర్వహించారు.



## ఆర్యవైశ్య విద్యార్థులు ఉన్నత విద్యావంతులు కావాలి

### ఆర్యవైశ్య టెన్త్ టాపర్స్‌కు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సన్మానం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఆర్యవైశ్య విద్యార్థులు ఉన్నత విద్యావంతులు కావాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం రాత్రి అవనిగడ్డలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థిను నంబూరు దీపిక (595), చెన్నగిరి చరిత (577), చెన్నగిరి యామిని (576) లను ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ అవనిగడ్డ విభాగం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ చేతులమీదుగా ఘన సన్మానం జరిగింది. విద్యార్థినులకు జ్ఞాపికలు, టీటీడీ డైరీలు బహుకరించి అభినందించారు. ఉన్నత విద్య అభ్యసించి అవనిగడ్డకు పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహాసభ అవనిగడ్డ విభాగం అధ్యక్షులు కొల్లిపర రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు విస్సంశెట్టి శ్రీనివాస్, నాయకులు బెజవాడ ధన సురేష్, దేసు శేషగిరిరావు, భద్రి పలువురు పాల్గొన్నారు.

## నాగాయలంక తీరాన్ని వెనుకబడిన ప్రాంతగా ప్రకటించాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నాగాయలంక మండల తీర ప్రాంతాన్ని అతి వెనుకబడిన ప్రాంతంగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ 36 కిలోమీటర్ల తీర ప్రాంతం లో 12 మత్స్యకారులు నివశించే గ్రామాలు ఉన్నయన్నారు. వీరు అనునిత్యం సముద్రంలోకి చేపల వేటకు వెళ్ళితేనే పూటగడిచే పరిస్థితిలో జీవిస్తున్నారని తెలిపారు.వీరు గ్రామాల నుంచి సమీపం లోని సముద్రంలోకి చేపల వేటకు వెళ్లేందుకు వీలుగా మడ అడవులలోంచి రహదారులు లేక పోవడం వలన పలు ఇబ్బందులుఎదురవుతున్నవాన్నారు. ఈ నాగాయలంక మండలంలో ఆధునిక సమాజానికి సుదూరంగా ఈలచెట్లదిబ్బ, ఎదురుమొండి అనే రెండు దీవుల గ్రామాలు కృష్ణానది మధ్యన ఉన్నవని లకనం చెప్పారు. ఈ దీవి గ్రామాల మధ్యన మడ అడవికి చెందిన భూములు ఉండటం అంతర్ గత రహదారులు, వంతెనల నిర్మాణంకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు అనుమతులు ఇవ్వక పోవడంతో ప్రకృతి వైపరిత్యాలు, అత్యవసర పరిస్థితుల్లో వైద్యం కొరకు మత్స్యకారులు మండల కేంద్రములో ఉన్న ఆసుపత్రులకు వెళ్ళే లోపులోనే ప్రాణాలు కొల్పుతున్న పరిస్థితులలో వీరు జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1977 దివిసీమ ఉప్పెన లో 10 వేల మంది మత్స్యకారులు మరణించిన విషయం గుర్తుచేశారు. స్వాతంత్రం శిద్ధించి 76 ఏళ్ళు అయినప్పటికీ వీరి అభివృద్ధి,సంక్షేమానికి పాలక పక్షాలు కృషి చెయ్యక పోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైన వీరిని మానవులుగా గుర్తించి వీరు నివశించే తీర ప్రాంత, దీవుల గ్రామాలను అతి వెనుకబడిన ప్రాంతంగా ప్రకటించి అన్ని ప్రభుత్వశాఖలను సమన్వయ పర్చి అనుమతులు మంజూరు చేసి అభివృద్ధికి తక్షణం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని నాగాంజనేయులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

## మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత తాగునీరు



కోడూరు/నాగాయలంక, మేజర్ న్యూస్ : వేసవి ఎండల తీవ్రత నేపథ్యంలో తీర గ్రామాల దాహం తీర్చేందుకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఉచిత త్రాగునీరు సరఫరా చేశారు. ఆదివారం కోడూరు మండలం గొల్లపాలెం, నాగాయలంక మండలం పాత ఉపకాలి గ్రామాలకు ఇరవై వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ద్వారా త్రాగునీరు సరఫరా చేశారు. మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పర్యవేక్షించారు.

# ఆరోగ్య భారతి శిక్షణ శిబిరానికి విశేష స్పందన



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఆరోగ్య శిక్షణ శిబిరానికి విశేష స్పందన లభించింది వ్యక్తి ఆరోగ్యంమే కుటుంబ ఆరోగ్యం కుటుంబాల ఆరోగ్యమే గ్రామ ఆరోగ్యం, దేశ ఆరోగ్యం, తద్వారా మనం దేశాన్ని ఆరోగ్యభారతిగా తీర్చిదిద్దుకొనవచ్చని డా.కుమారస్వామి అన్నారు. క్షేత్ర సంయోజక్ ఆరోగ్య భారతి వారు ఆదివారం స్థానిక మండల రెవెన్యూ సమావేశ మందిరంలో నిర్వహించిన ఆరోగ్య భారతి కృష్ణాజిల్లా కార్యాశాలలో మాట్లాడారు. నేడు మనం తీసుకుంటున్న కలుషిత ఆహారమే అనారోగ్యానికి కారణమని మనం ప్రకృతిని విడిచి కృత్రిమ పద్ధతులకు సాగు చేయడం వలన కృత్రిమ వరి వంగడాలతో వ్యవసాయం చేయటం వలన అలా తయారైన ధాన్యం అనారోగ్యానికి కారణం అవుతున్నాయని చెప్పారు. శారీరక మానసిక ఆధ్యాత్మిక సాంఘిక ధార్మిక ఆరోగ్యములు ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతం అవుతామని తెలియజేశారు శరీరము మనసు బుద్ధి ప్రాణము ఆత్మ ఈ ఐదు కలిస్తే మనిషి అవుతాడు. వీటిని అదుపులో ఉంచుకోగలిగినవాడు ఆరోగ్యవంతుడవుతారు. ఈ ఉద్దేశంతో అఖిల భారత స్థాయిలో ఆరోగ్య భారతి ఏర్పడిందని గ్రామ సీమలలో ప్రజలను చైతన్యపరిచి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఆరోగ్య భారతి కార్యకర్తలపై ఉన్నదని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య భారతి అధ్యక్షులు డాక్టర్ పి ఎస్ రావు ప్రథమ చికిత్స గురించి తెలియజేస్తూ కార్డియో అరెస్ట్ గుండెపోటులకు మధ్యనున్న వ్యత్యాసాన్ని తెలియజేస్తూ సిపిఆర్ ఎలా చేయాలి అన్న విషయంపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు ప్రాంత సహకార్యదర్శి డాక్టర్ ఏవీఎన్ నారాయణ ఆరోగ్యకరమైన జీవన విధానా న్ని గూర్చి వివరించారు. తొలుత ఆరోగ్య భారతి కృష్ణాజిల్లా కార్యదర్శి జల్లూరి రమా కుమారి స్వాగతం పలకగా ప్రాంత కార్యవర్గ సభ్యులు ఎన్బి కామేశ్వరి ప్రార్ధన గావించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య భారతి ప్రథమ చికిత్స ప్రముఖులు డాక్టర్ వంగరశేషగిరి, మునగాల ఉదయ్ కుమార్, తుంగల వెంకటగిరి, ఆరోగ్య భారతి కార్యకర్తలు పాల్గొన్నారు జిల్లా నుంచి 30 మంది ఆరోగ్య భారతి కార్యకర్తలు మచిలీపట్నం ఉయ్యూరు గుడివాడ కోడూరు నాగాయలంక చల్లపల్లి మున్నగు గ్రామాలనుంచి విచ్చేశారు.

# జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్స్ పంపిణీ



**జగ్గయ్యపేట,ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ చేపట్టిన క్రియాశీలక కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగస్వాములు అయిన క్రియా వాలంటీర్‌లకు సభ్యత్వం కిట్ లను పట్టణంలో విజయవాడ రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయ భాను, జనసేన పార్టీ కేంద్ర కార్యాలయ ప్రతినిధులు సాయి, అమీర్,ప్రసాద్ సమక్షంలో వాలంటీర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ దేశ రాజకీయ పార్టీల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కార్యకర్తల కుటుంబాలకు భరోసా అందించేందుకు మన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ బృహత్తర కార్యక్రమం చేపట్టారని తెలిపారు. సభ్యత్వంతో కార్యకర్తలకు జనసేన పార్టీలో గుర్తింపు, భరోసా ఉంటాయని అన్నారు. పవన్ కళ్యాణ్ పార్టీని ముందుకు తీసుకెళ్తూ అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారన్నారు. ఇప్పటికే 12 లక్షల సభ్యత్వాలతో జనసేన పార్టీ సంస్థాగతంగా బలమైన పార్టీగా ఎదిగిందన్నారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు, వారి కుటుంబాలకు అండగా ఉండే విధంగా పవన్ కళ్యాణ్ సరికొత్తగా ఆలోచించి ఇన్సూరెన్సు పథకాన్ని ప్రవేశ పెట్టారని అన్నారు. ఈ సభ్యత నమోదు ద్వారా ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలకు పరిహారంగా రూ. 5 లక్షల చెక్కులను పార్టీ ద్వారా అందజేసినట్లు తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ కార్యక్రమం నేరుగా కేంద్ర కార్యాలయ సిబ్బంది ద్వారా జరగడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు జనసేన పట్టణ, మండల నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, క్రియాశీలక వాలంటీర్లు తదితర సభ్యులు పాల్గొన్నారు.

# డాక్టర్ బండారు దంపతుల కృషితో ప్రగతిపథంలో సింగలూరు







**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడివాడ పట్టణ ప్రముఖ యువవైద్యులు, వివిధ రంగాల యువతతో కూడిన "గుడివాడ సైక్లింగ్ క్లబ్" బృందం గుడ్లవల్లేరు మండలం ఆదర్శ సింగలూరు గ్రామాన్ని ఆదివారం సందర్శించి, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రశంసించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుడివాడ శాఖ అధ్యక్షులు డాక్టర్ మాగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ సింగలూరు గ్రామంలో మౌళిక సదుపాయాలు కల్పించటం, గ్రామస్థులు దురలవాట్లకు దూరంగా ఉండటం, మహిళా సాధికారత, బాలికల విద్య, ఆరోగ్యం, ఆధ్యాత్మికతో కూడిన సమగ్ర గ్రామాభివృద్ధిలో డాక్టర్ బండారు శ్యామ్ కుమార్ రెండు దశాబ్దాల కృషి అభినందనీయమన్నారు. డాక్టర్ పొట్లూరి వంశీకృష్ణ మాట్లాడుతూ, సింగలూరు గ్రామం ప్రగతిపథంలో రూపాంతరం చెందటంలో డాక్టర్ బండారు శ్యామ్ కుమార్, సరస్వతి దంపతుల కృషి, గ్రామస్తుల, ప్రభుత్వ సహకారం ఆదర్శనీయం అన్నారు. ఇలాంటివి రుద్రవీణ లాంటి సినిమాల్లోనే చూస్తామని, ప్రత్యక్షంగా చూడటం చాలా అరుదు అన్నారు. గుడివాడ సైక్లింగ్ క్లబ్ బృందం మాట్లాడుతూ, సింగలూరులో జరిగినటువంటి రామాలయ నిర్మాణం, వాటర్ ప్లాంట్ నిర్మాణం, లైబ్రరీ ఏర్పాటు, రీడింగ్ రూమ్ సౌకర్యం,10 అడుగుల ఎత్తు స్వామి వివేకానంద విగ్రహం, ఆదర్శవంతమైన రీతిలో పూర్తవుతున్న స్మశాన వాటిక, మహిళా సాధికారత, బాలికల విద్య తదితర కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉన్నాయన్నారు.

ఈ పర్యటన ఒక విజయవంతమైన గ్రామాభివృద్ధి పాఠంగా అనిపించిందని సింగలూరు గ్రామాభివృద్ధిలో తాము కూడా భాగస్వాములవుతామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉండవల్లి సురేష్ బాబు, డాక్టర్ అనురాధ, డాక్టర్ పిన్నమనేని రామకృష్ణ ప్రసాద్, డాక్టర్ సూరజ్, డాక్టర్ సూర్య శరణ్ కుమార్, డాక్టర్ అంకిత, రావి హర్ష, అవినాష్, శివగుప్త, గుడ్లవల్లేరు సేవా ప్రముఖులు గద్దె సోమరాజు, సింగంశెట్టి ఆదినారాయణ గ్రామస్తులు ఉద్దంటి శివనాగ మల్లేశ్వరరావు, కోటా పైడేశ్వరరావు, మాచర్ల రమణయ్య, ఆకురాతి హనుమంతరావు, చిలుకోటి దుర్గారావు, దోనేపూడి ప్రసాద్, ఆకురాతి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ఉద్యాన సహాయకులు సచివాలయంలో పనులు చేసుకునేలా చూడాలి



**రాష్ట్ర అధ్యక్షులు బాణోతు నాగరాజు**

**విజయవాడ మేజర్ న్యూస్ :** రైతు గ్రామ ఉద్యాన సహాయకులను సచివాలయం శాఖలో పనిచేసుకునే విధముగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర అధ్యక్షులు బాణోతు నాగరాజు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గ్రామ ఉద్యాన సహాయకులకు జాబ్ చార్ట్ ప్రకారం మాత్రమే విధులు నిర్వహించేలా చూడాలని గ్రామ ఉద్యాన సహాయకుల సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో విజయవాడ ప్రెస్ క్లబ్ లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు బి.నాగరాజు మాట్లాడుతూ గ్రామ ఉద్యాన సహాయకులను ఉద్యాన పంటల విస్తీర్ణం ప్రతిపాదికన ఉద్యాన అధికారి పర్యవేక్షణలో ఉద్యాన శాఖ విధులు నిర్వహించే విధంగా మ్యాపింగ్ చేయాలని, గత 6 సంవత్సరాలుగా ఉద్యాన సహాయకులకు ఎటువంటి ట్రాన్ఫర్, ప్రమోషను ఇవ్వకుండా ఉండటం వల్ల ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. చాలామంది ఉద్యోగులు డిప్లమా, జనరల్ డిగ్రీ, బీఎస్సీ హార్టికల్చర్, ఎమ్మెస్సీ అగ్రికల్చర్ చదువుకొని ఉన్నారన్నారు. గ్రామ ఉద్యాన సహాయకులను ఉద్యాన శాఖ పనులు చేసుకునే విధంగా ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. గ్రామ ఉద్యాన సహాయకులకు ప్రమోషన్ కొరకు చదువుకొనుటకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. గతంలో మంత్రివర్యులు గింజారపు అచ్చన్నాయుడు, ఉన్నత శాఖ అధికారులను కలిసి వినతి పత్రాలు అందజేశామని వారి నుండి ఏ విధమైన స్పందన రాలేదు. మా యొక్క సమస్యలు పరిష్కరించని ఎడల ఏప్రిల్ 28 నుంచి 2303 గ్రామ ఉద్యాన సహాయకులు మా యొక్క కార్యచరణ ప్రకటిస్తామని తెలియజేసుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు ఉద్యాన సహాయకుల సంక్షేమ సంఘాల జేఏసీ మీడియా సమావేశం పాల్గొన్న వారు జనరల్ సెక్రటరీ సురేంద్ర, ఉపాధ్యక్షులు మురళీ చంద్రయ్య, కోశాధికారి ఆంజనేయులు,ఉద్యాన సహాయకులు దుర్గా ప్రసాద్, సుబ్రమణ్యం, దీక్ష, షమీమ్, భరత్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణా తరగతులు సద్వినియోగం చేసుకోవాలి




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వేసవి శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని హెడ్ పోస్ట్ మాస్టర్ సింహాద్రి రామలింగేశ్వరరావు అన్నారు. అక్షర ఫౌండేషన్ శ్రీ విజ్ఞాన విహార ఇంగ్లీష్ మీడియం స్కూల్ సహకారంతో ఆదివారం వేసవి శిక్షణ తరగతులను విజ్ఞాన విహార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షర ఫౌండేషన్ సాహితీ సదన్ మానేపల్లి బాల కోటేశ్వరరావు టవర్స్ నేతృత్వంలో నిర్వహించే ఈ శిక్షణ శిబిరంలో 20 రోజులు పాటు జరిగే యోగ, వేద గణితం, చెస్, కమ్యూనికేటివ్ ఇంగ్లీష్ సబ్జెక్ట్స్‌లో శిక్షణ ఇస్తామన్నారు. 20 రోజుల అనంతరం నైపుణ్యాలు ప్రదర్శించిన విద్యార్థినీవిద్యార్థులకు అక్షరా ఫౌండేషన్ సహకారంతో బహుమతులు ప్రధాన కూడా జరుగుతుందన్నారు. సింహాద్రి రామలింగేశ్వర రావు పిల్లలతో మాట్లాడుతూ క్లాసులలో నేర్చుకున్నటువంటి విషయాలను ఇంటిదగ్గర కూడా సాధన చేయాలని చెప్పి తెలియజేశారు. అలాగే విద్య యొక్క ఆవశ్యకతను, అవసరాలను, వ్యక్తిత్వం మెరుగుపరుచుకునే విధంగా ఉండాలని తెలియజేశారు. విజ్ఞాన విహార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ కాశీభట్ల నాగ సూర్య తేజ మాట్లాడుతూ క్రమశిక్షణతో శారీరక వికాసం మానసిక వికాసం గురించి పిల్లలకు తగు సూచనలు చేశారు ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేశారు. అక్షర ఫౌండేషన్ వ్యవస్థాపకులైన మానేపల్లి కోటయ్య విద్యార్థులను ఆశీర్వదించారు.

# ఘనంగా కొమ్మారెడ్డి పట్టాభిరామ్ జన్మదిన వేడుకలు



**విజయవాడ మేజర్ న్యూస్ :** స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పుట్టినరోజుని పురస్కరించుకుని వారి జన్మదినోత్సవ వేడుకలు టి ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు, భవన నిర్మాణం అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు ఆధ్వర్యంలో విజయవాడ సింగ్ నగర్ లోని వారి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పట్టాభిరామ్ కేకును కోశారు. అనంతరం అందరూ కేకును పట్టాభికి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోన్ - 3 ఇంచార్జ్ రెంటపల్లి శ్యామ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, రాష్ట్ర కోశాధికారి ఆకుల సూర్య ప్రకాష్, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ లక్కి శెట్టి కనకారావు, ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు మోదుగు రాము, మైలవరం నియోజకవర్గం అధ్యక్షులు బూరుసు శివ, సీనియర్ టిడిపి నాయకులు దాసరి కనకారావు, టి ఎన్ ఎస్ ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లగూర చరణ్ సాయి యాదవ్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వెహికల్ డిపో నాయకులు, ఆటో యూనియన్ నాయకులు, భవన నిర్మాణ నాయకులు, కార్మికులు పెద్ద యెత్తున పాల్గొని పట్టాభిరామ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్‌కు డాక్టరేట్




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులిగడ్డ గ్రామ పంచాయతీ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ కు పిన్న వయస్సులో గౌరవ డాక్టరేట్ లభించింది. తమిళనాడులోని హోసూరులో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం 26వ తేదీ శనివారం క్లారెష్ట లోని ఫార్చ్యూన్ హోటల్లో ఘనంగా జరిగింది. అకాడమీ నిర్వాహకుల ఆధ్వర్యంలో కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథుల చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ ను సర్పంచ్ విజయ్ కుమార్ అందుకున్నారు. ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ నిర్వాహకులకు ఈ సందర్భంగా విజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. తన సేవలను గుర్తించి తనకు గౌరవ డాక్టరేటును ప్రధానం చేయడం సంతోషంగా ఉందని దీనితో పాటు బాధ్యత మరింత పెరిగింది అన్నారు ఉన్నదన్నారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో హైదరాబాదులో సారస్వత పరిషత్ విశ్వ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక మదర్ తెరిసా విశిష్ట సేవా జాతీయ పురస్కారం అందుకున్న విషయం విదితమే. కరోనా కష్టకాలంలో, ఇటీవల వచ్చిన వరదల సమయంలో అలాగే తన గ్రామ పంచాయతీ పరిధిలోని పేదలకు తన వంతు సాయం అందించడంతో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారంతో పంచాయతీలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన దాసరి విజయ్ కుమార్ సోషల్ సర్వీస్ విభాగంలో గౌరవ డాక్టరేట్ అందుకోవడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, పాలకవర్గ సభ్యులు, ప్రముఖులు, అధికారులు అభినందనలు తెలుపుతున్నారు. దాసరి విజయ్ కుమార్ భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, మరెన్నో ఉత్తమ అవార్డులు అందుకోవాలని గ్రామ పంచాయతీ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.



## జాతీయస్థాయిలో జర్నలిస్ట్ శివకు సన్మానం

**బికనీర్‌లో ఎన్ యుజె జాతీయ కార్యవర్గ సమావేశంలో దక్కిన గౌరవం**



**అమరావతి మేజర్ న్యూస్ :** సమాజిక సేవకుడు, సీనియర్ జర్నలిస్ట్, 'పెన్ 'నేత గరికపాటి శివ ను నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) న్యూఢిల్లీ సంఘం ఘనంగా సత్కరించింది. రాజస్థాన్ రాష్ట్రం బికనీర్ లో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు ఎన్ యూ జే (ఐ) సంఘ జాతీయ అధ్యక్షుడు సురేష్ శర్మ, సెక్రటరీ జనరల్ త్రివిధ నారాయణ, మహిళా కార్యదర్శి అభినయ నిఘాయన్ చేతులమీదుగా రాజస్థాన్ సాంప్రదాయంలో ఘనంగా సన్మానించారు. సంఘ జ్ఞాపికను అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంఘ జాతీయ ఉపాధ్యక్షుడు బదే ప్రభాకర్, సింహాద్రి కృష్ణ ప్రసాద్, బద్దం సుమలత తదితరులు పాల్గొన్నారు.

## బేడ జంగం కులాన్ని ఎస్సీ జాబితాలో కొనసాగించాలి

**ఎపీ బేడ (బుడ్గ) జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం నాగేశ్వరరావు**



**విజయవాడ మేజర్ న్యూస్ :** రాజ్యాంగ బద్దంగా ఉన్న బేడ (బుడ్గ) జంగం కులాన్ని ఎస్సి జాబితాలో గతంలో లాగానే కొనసాగించాలని ఏపీ బేడ (బుడ్గ) జంగం క్రమ సంఖ్య - 9 షెడ్యూల్ కులం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గాంధీ నగర్ ప్రెస్ క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ 1950వ సంవత్సరం నుంచి రాజ్యాంగ బద్దంగా ఎస్సి జాబితాలో కొనసాగుతున్నామని తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా 2023 అక్టోబర్ 10వ తేదీ వరకు కొనసాగినట్లు తెలిపారు. అయితే ఎస్సి వర్గీకరణకు సంబంధం లేకుండా ఇప్పటి వరకు ఎస్సి జాబితాలోనే కొనసాగిన తమ కులాన్ని ఆన్ లైన్ లో నిలుపుదల చేయడం వల్ల తీరని అన్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే విద్య, ఉద్యోగ, సంక్షేమ రంగాల్లో ఎస్సి జాబితా ద్వారా వచ్చే అవకాశాలు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. ఎస్సి వర్గీకరణ విషయంలో ప్రభుత్వం తమ కులాన్ని గ్రూప్ - ఎ లో పెట్టి సామాజిక న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మానవతావాది శ్యామ్ కిషోర్ త్వరగా కోలుకోవాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వితరణ శీలి, సేవా తత్పరుడు, పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొని పేద ప్రజలకు అండగా నిలిచిన తోట శ్యామ్ కిషోర్ నాయుడు అనారోగ్యంతో వైద్యం చేయించుకుని ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొన్న ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన పార్టీ అధికారం ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్యం విషయాలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా సేవా భావంతో అందరి మనసులో నిలిచిన వ్యక్తి శ్యాం కిషోర్ నాయుడు ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నాను అని ముందుకు వచ్చి నియోజకవర్గంలో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడంలో ముందు వరుసలో ఉంటారన్నారు. మంచి మిత్రుడు త్వరగా కోలుకొని ప్రజాసేవకి రావాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ టౌన్ ఉపాధ్యక్షులు ఆలమల్ల చందు బాబు, జనసేన పార్టీ టౌన్ ప్రధాన కార్యదర్శి అన్నపురెడ్డి ఏసుబాబు, జనసేన పార్టీ నాయకులు మత్తి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని శ్యాంకిశోర్ నాయుడుకి ధైర్యం చెప్పారు.



## అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆదివారం ఉదయం మంత్రి కొల్లు రవీంద్ర ద్వారకా తిరుమలలో అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. మంత్రితో పాటు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్ రాజు, పీతల సుజాతా, ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద ఆశీర్వచనాలు అందించారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ నెల 28వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు ఆయన తెలిపారు.ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.

## అనాసాగరంలో పోతురాజుకు పాల పొంగళ్ళు



**నందిగామ, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్:** పట్టణ శివారు అనాసాగరం గ్రామ మునేటి ఒడ్డున ఉన్న పోతురాజు వద్ద గ్రామ రైతుసోదరులు పంటలు బాగా పండడంతో పోతురాజుకు పాల పొంగలు అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన తెలుగు దేశం పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రాము కి నందిగామ శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆదేశం మేరకు పంటలకు నీరు సకలంలో రావడానికి అధికారులతో మాట్లాడి కృషి చేసినందుకుగాను గ్రామ రైతులు నీటి సంఘం అధ్యక్షులు చలమల కృష్ణ ఆధ్వర్యంలో ఏచూరి రాముకి సన్మానం చేశారు. ఈ కార్యక్రమలో కాసర్ల లక్ష్మి నారాయణ, శ్రీనివాస చారి, చాకిరి శ్రీను దుగ్గిదేవి గోపి కృష్ణ, కరి హనుమంతు, గ్రామ రైతు సోదరులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్



**నందిగామ, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్:** పోలీస్ స్టేషన్ పరిధిలో చెడు నడత కలిగి వివిధ కేసుల్లో ఎదుటివారిని ఇబ్బందులు గురిచేస్తూ ఉన్న వారందరికీ ఆదివారం నందిగామ పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు. మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేదని అటువంటి చర్యలు చేసే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ వైవియల్ నాయుడు, ఎస్సై అభిమన్యు హెచ్చరించారు. ఇకపై ఎటువంటి వివాదాలకు పోమని వారి చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉచితంగా శిక్షణ



### షేర్ మహమ్మద్ పేటలో విలేజ్ ఛాంపియన్స్ ఆధ్వర్యంలో గ్రామ సభ

### సిడాప్ ద్వారా ఉచితంగా అందించే ఉద్యోగ శిక్షణ అవకాశాలపై అవగాహన

### యువతీ యువకులకి అవగాహన కల్పించిన జె.డి.ఎమ్., ఫుడ్ ప్రాసెసింగ్ డి.ఆర్.ఎమ్

**జగ్గయ్యపేట ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ :** గ్రామాల పరిపూర్ణ వికాసం చెందాలంటే పూర్తిస్థాయి ఉద్యోగ, ఉపాధి కల్పన గ్రామాలలో ఉండాలి. ఇందుకోసం దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సీడాప్ ద్వారా 18 నుంచి 35 సంవత్సరాలోపు గల గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరుగుతుందని జె.డి.ఎమ్ (జాబ్స్ డిస్ట్రిక్ మేనేజర్) సుమలత చెప్పారు. ఎంపి కేశినేని శివనాథ్ సహకారంతో కేశినేని ఫౌండేషన్ ద్వారా హైదరాబాద్ ఎన్ఐఆర్ డి పి ఆర్ లో సమగ్రగ్రామీణాభివృద్ధి పై శిక్షణ పొందిన విలేజ్ ఛాంపియన్స్, ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ ఎన్ఐఆర్ డిపాజిట్ జి.వి.నరసింహారావు ఆద్వర్యంలో ఆదివారం మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో గ్రామ సభ జరిగింది. ఈ సభ లో నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన గురించి, స్వయం సహాయ సంఘాలకు స్వయం ఉపాధి రంగాలలో ఉన్న అవకాశాలు, ప్రభుత్వం అందించే రుణాల గురించి జె.డి.ఎమ్ (జాబ్స్ డిస్ట్రిక్ మేనేజర్) సుమలత తోపాటు ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ ఎన్ ఐ ఆర్ డి జి.వి.నరసింహారావు వివరించారు.ఈ సభలో జె.డి.ఎమ్ సుమలత మాట్లాడుతూ గ్రామాలలో నిరుద్యోగులు ఎక్కువగా ఉన్నారని వారికి ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు వినియోగించుకోవాలన్నారు. డి.డి.యు.జి.కె.వై (దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన) పథకం ద్వారా నిరుద్యోగులకి వారి అర్హతకి సంబంధించిన నైపుణ్య, కమ్యూనికేషన్ స్కిల్ పెంపొందించే విధంగా ఉచితంగా శిక్షణ అందిస్తామన్నారు.. వీరికి శిక్షణ 90 నుంచి 100 రోజులు ఉంటుందని, శిక్షణ పొందే వారికి భోజన సౌకర్యాలు, హాస్టల్ వసతి అన్ని సౌకర్యాలు ఉచితంగా ఉంటాయని చెప్పారు. సిడాప్ ద్వారా బిఎస్సీ నర్సింగ్ చదివిన యువతీయువకులకు ట్రైనింగ్ ఇచ్చి జర్మన్ పంపిస్తున్నట్లు తెలిపారు. జర్మన్ భాష పై కూడా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. జగ్గయ్యపేట పట్టణంలోని కోదాడ రోడ్ లోని విజ్ఞాన్ స్కూల్ వద్ద దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను సందర్శిస్తే మరింత అవగాహన కలుగుతుందన్నారు. అలాగే ఉపాధి రంగంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు గురించి ఫుడ్ ప్రాసెసింగ్ డి.పి.ఆర్ సురేష్ వివరించారు.. ఈ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు మీద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రుణాలు, సబ్సిడీ గురించి చెప్పారు. ఈ రుణాల ఏ విధంగా పొందాలో ఎలా రిజిస్ట్రేషన్ చేసుకోవాలో వివరించారు. అనంతరం ఎన్.ఐ.ఆర్.డి ఎన్.టి.ఆర్ జిల్లా ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ జి.వి.నరసింహారావు మాట్లాడుతూ వికసిత్ పంచాయతీలో భాగంగా గ్రామాలు పూర్తిస్థాయి అభివృద్ధి చెందాలనేది ఎంపీ కేశినేని శివనాథ్ ఉద్దేశ్యమన్నారు. గ్రామీణ ప్రాంతంలోని యువతీయువకులు నిరుద్యోగంతో భాదపడుకుండా వుండేందుకు జిల్లా అధికారులతో మాట్లాడి ఉద్యోగ కల్పన, ఉపాధి రంగాల్లో అవకాశాలపై ఈ గ్రామ సభ ఎంపి కేశినేని శివనాథ్ ఏర్పాటు చేయించటం జరిగిందన్నారు. జిల్లా అధికారులు చెప్పిన విధంగా ఉచితంగా శిక్షణ పొంది ఉద్యోగాలు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ అప్ కోఆర్డినేటర్ రామ తులసి, వెలుగు ఏపీఎం వెంకటేశ్వర రావు, మండల సమైక్య అధ్యక్షులు గద్దె రాజలక్ష్మి, సిడాప్ జాబ్ కోఆర్డినేటర్స్ అశోక్,చందు, నియోజకవర్గ సిడాప్ ట్రైనింగ్ సెంటర్ ఇన్ చార్జ్ రమేష్ లతో పాటు,డ్వాక్రా సంఘాల మహిళలు, గ్రామ ప్రజలు, యువతీయువకులు, పంచాయతీ ఛాంపియన్స్ పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరు ఆచరించాలి



**తోట్లవల్లూరు ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుర్విందపల్లి గ్రామంలో జరిగిన క్రీస్తు సువార్త సభలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన క్రైస్తవ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ యేసు క్రీస్తు బోధించిన విధంగా ప్రతి ఒక్కరూ సత్యమును పాటిస్తూ ప్రతి ఒక్కరి పట్ల ప్రేమాభిమానాలతో మెలగాలని సూచించారు. ఆయన బోధనలకు అనుగుణంగా నడుచుకున్నప్పుడే క్రీస్తు యొక్క దీవెనలు ఆ కుటుంబంపై ఉంటాయని పేర్కొన్నారు. క్రీస్తును నమ్ముకున్న వారికి ఎటువంటి అపజయములు ఉండవని ఆ దేవుని సన్నిధిలో ఎల్లప్పుడూ నిజాయితీతో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా క్రీస్తు సువార్త సభల నిర్వహకులు ఎమ్మెల్యే కుమార్ రాజాను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, పలువురు స్థానిక తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ




**పెదపారుపూడి ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వెంట్రప్రగడ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రమును ఏర్పాటు చేశారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు దోరడ్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రంలో ఆదివారం మజ్జిగ పంపిణీ చేశారు. పి.సతీష్ దాతృత్వంతో మజ్జిగ పంపిణీ చేసినట్లు కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఉపాధ్యక్షులు వి. రవిచంద్రశేఖర రావు, పలువురు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదమ్ముల వివాహ వేడుకలలో నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**పెదపారుపూడి ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెదపారుపూడి గ్రామంలో జరిగిన నాగనబోయిన గాంధీ, నాగనబోయిన నాగేశ్వరరావు సోదరుల కుమారుల వివాహ వేడుకలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. గాంధీ, నాగేశ్వరరావు ల కుమారులు సునీల్, శ్యామ్యూల్ వివాహ వేడుకలలో ఆయన పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. సోదరులు ఇద్దరు ఒకేసారి తమ కుమారుల వివాహం చేయడం అభినందనీయమని పేర్కొంటూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిర్జా అబ్బాస్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కుమార్ రాజా



**పమిడిముక్కల ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అలినఖిపాలెం గ్రామంలో జరిగిన తెలుగుదేశం పార్టీ నాయకుడు మిర్జా అబ్బాస్ తల్లి పెదకర్మ కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, కృష్ణాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నాదెళ్ల సుబ్రహ్మణ్యం, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులు దాడిని ఖండిస్తూ కొవ్వొత్తులతో నిరసన



**జగ్గయ్యపేట ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ :** జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గం దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆధ్వర్యంలో మండలంలోని పేర్ మొహమ్మద్ పేట గ్రామం లో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులకు కోట కృష్ణ మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాదులు కాల్పులు జరిపి పర్యాటకులను చంపడాన్ని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. భారత పర్యాటకులే లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు దాడి చేయడం మతోన్మాద చర్య అన్నారు.

హిందూ, ముస్లింల మధ్య గొడవలు సృష్టించడానికి ఉగ్రవాదులు దాడులకు పాల్పడటం హేయమైన చర్య అన్నారు. ఉగ్రవాదులకు కులం, మతం, ప్రాంతం అనేది ఉండదని అన్నారు. ఈ దాడిలో 28 మంది పర్యాట కులు మరణించడాన్ని తీవ్రంగా ఖండిం చారు. పర్యాటకులపై జరిగిన దాడిని అందరూ ముక్తకంఠంతో ఖండించాలన్నా రు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు దంతాల వెంకటేశ్వర్లు, దంతాల రాజేశ్వరి, కాకనబోయిన సుబ్బారావు, షేక్ మీరా సాహెబ్, ఎస్ రామనాథం, కోట రవికుమార్, దంతాల నరేంద్ర, షేక్ బడే మియా, గ్రామస్తులు షేక్ మస్తాన్, కె గోపి, గంజి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి






**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు ప్రధాన సెంటర్లో వాహనాలను తనిఖీ చేస్తున్నకోడూరు ఎస్సై చాణిక్య ఆది వారం కోడూరు ప్రధాన సెంటర్లో వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనదారులను ద్విచక్ర వాహనదారులను ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని డాక్యుమెంట్స్ తప్పనిసరిగా ఉండాలని, అలా నిబంధనలను పాటించని వారిపై చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని హెల్మెట్ వాడక పోవడం వలనే అనేకమంది ప్రమాదాలలో మృత్యువాత పడుతున్నారని తెలిపారు. అతివేగం ప్రమాదకరమని అతివేగంగా ప్రయాణించటం వలన అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వాహనదారులు ద్విచక్ర వాహనదారులు అతివేగంగా ప్రయాణించకుండా తగు జాగ్రత్తలు వహిస్తూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని రోడ్డు ప్రమాదాలను నివారించాలని ఎస్సై చాణిక్య తెలియజేశారు.

## మైనర్ బాలలకు, తల్లిదండ్రులకు అవగాహన



**పామర్రు ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ :** వాహనాలు నడుపుతున్న మైనర్ బాలలు, వారి తల్లిదండ్రులకు ఆదివారం గుడివాడ డిఎస్పి వి. ధీరజ్ వినీల్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్ రావు ఆదేశాల మేరకు సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లలో వాహనాలు నడుపుతున్న మైనర్ బాలలు వారి తల్లిదండ్రులను పిలిచి వారికి ప్రమాదాలు జరుగుతున్న తీరు, మైనర్ బాలలకు వాహనాలు ఇస్తే జరిగే నష్టాలను గూర్చి విశదీకరించారు. అంతేగాక మైనర్ బాధలలో వాహనాలు నడిపితే విధించే శిక్షలు చట్టాల గురించి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పామర్రు సీఐ వి.శుభాకర్, ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

## సీనియర్ నేత మాజీ మంత్రి వసంత నాగేశ్వరావుకు జంపాల ఆత్మీయ సత్కారం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరావు ఆదివారం నాడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య కార్యాలయానికి మర్యాదపూర్వకంగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనను సాదరంగా ఆహ్వానించారు జంపాల వసంత నాగేశ్వరావు అందరికీ ఆత్మీయ నేత అని ఆయన తమ కార్యాలయానికి రావడం సంతోషకరమన్నారు. వసంత నాగేశ్వరావును సత్కరించారు. ఈ సందర్భంగా మైలవరం రాజకీయాలపై చర్చించారు. వసంత నాగేశ్వరావు మంత్రిగా ఉన్నప్పటి నుండి వారి మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. నేటికీ వారి మధ్య అనుబంధం కొనసాగుతుందని... చంద్రబాబు సారధ్యంలో అభివృద్ధికి అందరూ తమ వంతు కృషి చేద్దామని వసంత నాగేశ్వరావు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా మహిళా అధ్యక్షురాలు సందీపాము



**జి.కొండూర్ మేజర్ న్యూస్ :** ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా సందీపాము లీల్లిమ్మను రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావు ఆమెను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసినట్లు లిల్లిమ్మ ఆదివారం విలేకరులకు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన మహిళా హక్కులు,వాటి పరిరక్షణ కొరకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నియమితులైన మైలవరం మండలం గణపవరం గ్రామానికి చెందిన మహిళ. ఆమె 27 ఏళ్ల పాటు తెలుగు పండిట్ గా ఎన్టీఆర్ జిల్లాలోని జి కొండూరు,వత్సవాయి గ్రామాలలో ని జిల్లా పరిషత్తు హైస్కూల్లో పనిచేసే ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారు.అలాగే పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ఆమె పనిచేస్తున్నరు.మహిళ ల హక్కులు,వారి చట్టాలపై అవగాహన కల్పిసానన్నారు.తనను జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## చల్లపల్లిలో అఖిలపక్ష, ప్రజాసంఘాల నిరసన



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** పెహల్గామ్ ఉగ్రదాడిని నిరసిస్తూ చల్లపల్లిలో అఖిల పక్ష, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం వినూత్నరీతిలో నిరసన వ్యక్తం చేశారు. స్థానిక ప్రధాన సెంటర్లో జరిగిన కార్యక్రమంలో మృతిచెందిన పర్యాటకులకు నివాళులు అర్పించారు. కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదుల దాడిని ముక్తకంఠంతో ఖండించారు. ఉగ్రవాదం, మతోన్మాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. ఉగ్రవాదం దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసన వ్యక్తంచేశారు. పర్యాటకుల మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ మౌనం పాటించారు. టీడీపీ ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్బాబు, ప్రజాసంఘాల నేత దాసి సీతారామరాజుల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోట విజయరాధిక, వైస్ ఎంపీపీ పిట్టు వెంకటేశ్వరమ్మ, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, రైతుసంఘం రాష్ట్ర నేత హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, వివిధ పార్టీల నేతలు షేక్ నబీఘోరి, మీర్ రిజ్వాన్, బోలెం నాగమణి, వాకా రామచంద్రరావు, షేక్ నసీంఘోరి, వాసు తదితరులు పాల్గొన్నారు.




## ప్లాస్టిక్లు నివారించండి ఆరోగ్యాలను కాపాడుకోండి

**పెడన, మేజర్ న్యూస్ :** స్లో పాయిజన్ లాగా నిత్యం మన శరీరాల్లోకి మనకి తెలియకుండా ప్రవేశిస్తున్న ఈ యొక్క ప్లాస్టిక్ వల్ల ప్రాణాంతకమైన వ్యాధులు కావాలని కొని తెచ్చుకునే పరిస్థితి వస్తుందని దీనిని ప్రతి ఒక్కరూ గుర్తించి పూర్తిగా ప్లాస్టిక్ నివారణకు నడుం బిగించాలని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బండారు ఆనందప్రసాద్ పట్టణ ప్రజలను కోరారు. ఈ మేరకు బ్రహ్మపురం నుండి స్థానిక బస్టాండ్ సెంటర్ వరకు చిన్న పిల్లలు సింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారణ ప్లే కార్డులను ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల ప్రాణాంతకమైన వ్యాధులు గుండెజబ్బులు, క్యాన్సర్ లాంటివి సంభవిస్తున్నాయని, ఇటువంటి వ్యాధుల భారీనుండి పడకుండా ఉండా లంటే ప్లాస్టిక్ని పూర్తిగా నివారించాలన్నారు. అలాగే క్యారీ బ్యాగ్లను కూడా పూర్తిగా నిషేధించాలని పూర్వ మాదిరిగా చేతి సంచులను ప్రతి ఒక్కరు వినియోగించాలని కోరారు. చిన్నారుల విషయంలో తల్లిదండ్రులు ఈ ప్లాస్టిక్ పై ప్రత్యేక దృష్టి సారించి పూర్తిగా నివారించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర సుబ్రహ్మణ్యేశ్వర రావు, బొడ్డు దీక్షానందుడు, దేవాంగ యువజన సంఘం సభ్యులు, చిన్నారులు, తదితరులు ఉన్నారు.

## గిన్నిస్ రికార్డు సాధించిన అన్నా, చెల్లెలు




**గన్నవరం, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా, గన్నవరం కు చెందిన పి. కిషోర్, సుజాత దంపతుల కొడుకు మేధాన్ష్, కుమార్తె మనోజ్ఞ రోజలిండ ఆన్లైన్ బృంద సంగీత ప్రదర్శనలో మ్యూజికల్ కీబోర్డ్ వాయిద్యంతో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్లో స్థానం సంపాదించారు. హలేల్ మ్యూజిక్ స్కూల్ ఆగస్టిన్ దండంగి శిక్షణ సారథ్యంలో 18 దేశాల నుండి 1046 మంది కీబోర్డ్ వాయిస్తూ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో స్థానం దక్కించుకున్నారు. ప్రపంచ రికార్డు నెలకొల్పిన పి. మేధాన్ష్, మనోజ్ఞ రోజలిండ ను గిన్నిస్ ప్రతినిధులు ఆగస్టిన్, సత్కరించారు.

## సభ్యత్వాలలో మొదటిగా ఉండాలి



**జగ్గయ్యపేట ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ :** పట్టణంలోని విజయవాడ రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయంలో క్రియా వాలంటీర్లకు సభ్యత్వం కిట్లను అందించే కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గంలో అధిక సంఖ్యలో క్రియాశీలక సభ్యత్వం చేసిన వాలంటీర్లు ఈమని కిషోర్ కుమార్, షౌకత్ అలీ, తునికిపాటి శివ, తన్నీరు గోపి నాథ్, రామిశెట్టి తిరుమలాదేవి లను శాలువ తో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరం, నందిగామ, తిరువూరు, మైలవరం, జగ్గయ్యపేట నియోజకవర్గాలలో మరోసారి జరుగబోయే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు వాలంటీర్లు జనసేన పార్టీ ప్రతి గడపను తాకే విధంగా పనిచేసి, జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ప్రభుత్వంలో చేస్తూన్న మంచి పనులను వివరిస్తూ గ్రామాల్లో పార్టీని విస్తరింపచేయాలని, రాష్ట్రంలోనే ఎన్టీఆర్ జిల్లా జనసేన సభ్యత్వాలలో మొదటి స్థానంలో ఉండాలని జనసైనికులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ఇరువురు అరెస్ట్



**పామర్రు ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జుర్ఘువరం గ్రామంలో జాతీయ రహదారి పక్కన పక్కన చెట్ల కింద మద్యం సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై వి. రాజేంద్రప్రసాద్ తెలిపారు. డ్రోన్ ద్వారా నిర్వహించిన సర్వేలో చెట్టు కింద కూర్చుని మద్యం సేవిస్తున్న ఇరువురిని గుర్తించి తమ సిబ్బంది వీరిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా డ్రోన్ కెమెరాల సహకారంతో వారిని అదుపులోకి తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# ఐక్యతతో ముందుకు సాగుదాం... ఉగ్రవాదాన్ని నివారిద్దాం




## టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతికుమార్

## ఏ.పి.ఐ.ఐ.సి కాలనీలో శాంతి ర్యాలీ

**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీపడుతూ దినదినా అభివృద్ధి చెందుతుందని, దాన్ని చూసి ఓర్వలేక దాయాదులు దాడులు చేస్తూ హిందూ-ముస్లీం మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నారని కాని భారతీయులంతా కుల, మతాలకు అతీతంగా ఉగ్రవాదాన్ని నివారించేందుకు ఐక్యతతో ముందుకు సాగుతామని గద్దె క్రాంతికుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం కాశ్మీర్ పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ, మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ 4వ డివిజన్ ఏ.పి.ఐ.ఐ.సి అసోసియేషన్ ఆద్వర్యంలో జరిగిన శాంతి ర్యాలీలో టిడిపి యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతికుమార్ మాట్లాడుతూ ఆర్టికల్ 370 వచ్చిన తరువాత జమ్ము, కాశ్మీర్ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని దాన్ని చూసి ఓర్వలేని పాకిస్థాన్ ఉగ్రవాదలను ఉ సిగొల్పి దాడులకు దిగుతుందన్నారు. ఉగ్రవాదుల దాడులు దేశప్రగతిని ఆపలేవని, ఇటువంటి సమయాల్లోనే దేశప్రజలంతా కుల, మతాలకు అతీతంగా ఐక్యతగా ఉండాలన్నారు. కొన్ని దృష్ట శక్తులు ప్రజలను రెచ్చగొట్టి విడగొట్టాలని చూస్తున్నాయని, కులాలు, మతాలు మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నాయన్నారు. కానీ భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరూ కూడా భారతీయులమని, తమకు భారతదేశమే ఫస్ట్ తరువాతే ఏదైనా అనే నినాధంతో ముందుకు సాగాలన్నారు. ముస్లీం నాయకులు అబ్దుల్ ఖలాం మాట్లాడుతూ అన్ని వర్గాల వారు ఈ దాడులను ఖండిస్తున్నాయని, రాష్ట్రంలోని ముస్లీం సమాజం కూడా అన్ని మసీదులలో ప్రార్ధనలు చేసి, అక్కడు బ్యానర్లు కట్టి మరణించిన వారికి సంతాపం తెలియజేయడం జరిగిందన్నారు. కొందరు పన్నుతున్న కుట్రలలో హిందూ-ముస్లీంలు విడిపోకూడదని, అందరూ ఐకమత్యంతో భారతదేశం కోసం పోరాడతామన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు పాతూరి సాంబశివరావు, అబ్దుల్ సలాం, గొల్లపూడి సాంబశివరావు, అబ్దుల్ సత్తార్, యలమంచిలి రాజా, షేక్ జానీ, జరీనా, హసీనా తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్రదాడికి నిరసనగా ప్రతిభా సివిల్స్ అకాడమీ విద్యార్థులు కొవ్వొత్తుల ర్యాలీ






**విజయవాడ, ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ :** జమ్మూ- కాశ్మీర్‌లో ఉగ్ర దాడిని ఖండిస్తూ మృతులకు సంతాపంగా ఆదివారం సాయంత్రం విజయవాడ కానూరు లోని ప్రతిభా సివిల్స్ అకాడమీ విద్యార్థులు కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి ప్రసాదరావు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్లో టూరిస్టులపై ఉగ్ర వాదులు విచక్షణారహితంగా దాడి చేసి కాల్పులు జరపడం అమానుషం అన్నారు. మృతి చెందిన పర్యాటకులకు సంతాపం తెలిపారు. దేశ సమగ్రత, ఐక్యతకు చిచ్చుపెట్టాలని పాక్ ఉగ్రవాదులు ప్రయత్నిస్తున్నారు. ప్రపంచంలో అనేక దేశాలతో పోటీపడి భారత్ ఆర్థికంగా బలమైన శక్తిగా ఎదిగింది. అది ఓర్చుకోలేకే.. పాకిస్థాన్ ఈ కుట్రలకు పాల్పడుతోంది. ప్రపంచ దేశాలన్నీ ఈ దాడిని ఖండిస్తున్నాయి. చేసిన పాపానికి పాకిస్థాన్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్, ఆపరేషన్ హెడ్ నీల సురేష్ సైదారెడ్డి హిస్టరీ ఫ్యాకల్టీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జగజ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద

## ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

**జి.కొండూరు మేజర్ న్యూస్:** కుంటముక్కల గ్రామంలో సర్పంచి వంగూరు కుమారి, ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్, ప్రహాల్గామ్ లో అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదులు దాడిని తీవ్రంగా ఖండిస్తూ....శాంతియుతంగా కొవ్వొత్తులతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాల దగ్గర కొవ్వొత్తులు వెలిగించి మరణించిన వారికి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ వంగూరు కుమారి మాట్లాడుతూ, ఉగ్రవాదులు టూరిస్టులపై ఒక్కసారిగా కాల్పులు జరిపి చంపివేయటం తీవ్రంగా మనస్సు కలిసి వేసిందన్నారు. ఇటువంటి దాడులు మరలా పునరావృతం అవ్వకుండా ఉండాలని భగవంతుని కోరుకుంటున్నానని తెలిపారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. గాయపడిన వారిని త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పామర్తి వెంకటనారాయణ వంగూరి, కెనడి పామర్తి అప్పారావు పామర్తి రామారావు వంగూరి శ్రీరాములు లింగాల పేరయ్య వంగూరి శ్రీను వంగూరి హక్కులు ఆటో రాము, గ్రామ స్త్రీలు పురుషులు అధిక సంఖ్యలో కలుపు పాల్గొని మృతులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది.



## ఉగ్రవాదుల దుశ్చర్యను ప్రతిఒక్కరు ఖండించాలి

**గన్నవరం, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ :** పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా స్థానిక వివిఎన్. పురం రోడ్డులోని విశ్వ వెంచర్ కు చెందిన గేటెడ్ కమ్యూనిటీ సముదాయంలో ఆదివారం శాంతి ర్యాలీ నిర్వహించారు. సముదాయంలోని నివాసితులందరూ క్యాండిల్స్ వెలిగించి పహల్గాం మృతులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్వ వెంచర్ ఎండీ గుర్రం అంజయ్య(నాని) మాట్లాడుతూ... పహల్గాంలో ఉగ్రవాదులు దాడులు చేసి 28 మంది టూరిస్టను పొట్టనపెట్టుకోవడం దారుణమన్నారు. ఉగ్రవాదుల దుశ్చర్యను ప్రతిఒక్కరు ఖండించాలని కోరారు. ఇటువంటి సమయంలో దేశం అంతా ఒక్కతాటిపై నిలవాలని చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రతిఒక్కరూ మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. గ్రేటెడ్ కమ్యూనిటీ పెద్దలు ఏవీవీఎస్ఎస్. రాజు, ముక్కామల ఉమామహేశ్వరరావు, రాధకృష్ణ. డేగల చిన్నపులయ్య, ఏఎస్. రావు, మణివర్మరాజు, ఏ. భారతలక్ష్మి, పార్వతి, రజనీకుమారి, సత్యశ్రీ, వేణుగోపాల్, గోపిరావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ బాధితులకు మద్దతుగా బుద్దవరంలో శాంతి ర్యాలీ




**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** ఆదివారం రాత్రి గన్నవరం మండలం బుద్దవరం గ్రామంలో పహల్గామ్ ఉగ్రవాదుల దాడికి నిరసనగా మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై, హిందూ ముస్లిం భాయి భాయి, ఉగ్రవాదం నశించాలి అంటూ నినాధాలు చేశారు. గ్రామ పెద్ద బడుగు మరియదాసు మాట్లాడుతూ భారతదేశంలో వివిధ కులాలకు మతాలకు చెందిన వారు ఉన్నారని, అటువంటి భారతదేశంలో మంటలు రాజేసేందుకు దాయాధులైన పాకిస్తాన్ కు చెందిన ఉగ్రవాదులు విహార యాత్ర కు జమ్మూ కాశ్మీర్ వెళ్లిన భారతీయులను మతం పేరు చెప్పించి మరి చెప్పడం దారుణం అన్నారు. ఎన్ని ఉద్రిక్తలు వచ్చినా భారతీయులంతా కులాలకు మతాలకు అతీతంగా ఉండి మనమంతా ఒకటే అంటూ భారతదేశం ఫస్ట్ తర్వాతే మేము అనే నినాదంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బడుగు బాలమ్మ, కంభంపాటి లక్ష్మి, ముద్రబోయిన శ్రీను, గండికోట దసరద, నక్కా ఆదినారాయణ, ముద్రబోయిన వెంకటేశ్వరరావు, ములికి రమాదేవి, కుప్పాల రాఘవ తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999